# వారధి

## ఎమ్.ఉమాలక్ష్మి

అది నాలుగిళ్ళ చావడి ఆ ఇంట్లో ఒక భాగంలో తన నలుగురి పిల్లలతో అతి కష్టంగా సంసారం సాగిస్తుంది సుందరమ్మ!

సుందరమ్మకి ముగ్గురు మగపిల్లలు ఒక ఆడపిల్ల పెద్దవాడు విశ్వంకి, ఈ మధ్యనే తాలూకా ఆఫీసులో ఉద్యోగం వచ్చింది

సుందరమ్మ భర్త పోయాక ఉన్న ఇల్లు నగలు ఒకొక్కటే అమ్మి పిల్లలకి చదువులు చెప్పించింది ఇంట్లో సంసారం గడిపింది ఇప్పుడు విశ్వానికి ఉద్యోగం రావడంతో సుందరమ్మ మనసు తేలికపడింది

రెండోవాడు ప్రవీణ్ డిగ్రీ పూర్తిచేసి నిరుద్యోగిగా ఉన్నాడు మూడోవాడు సంతోష్ ఇంటర్ చదువుతున్నాడు ఆఖరి పిల్ల సంధ్య టెన్త్‌క్లాసు ప్యాసయిందనిపించి సుందరమ్మకి చేదోడు వాదోడుగా ఇంట్లోనే ఉంటుంది

విశ్వానికి ఉద్యోగం రావటంతోటే పిల్లనిస్తామంటూ చాలా మంది రాసాగారు విశ్వం తనకి అప్పుడే పెళ్ళి చేసుకోవాలని లేదని ఒక ఏడాది కాలక్షేపం చేసాడు

ఆ తర్వాత విశ్వానికి ఆ ఊరు నుండి ట్రాన్సర్ అయ్యింది విశ్వానికి వంట చేతకాకపోవడం వల్ల హోటల్ మెతుకులే గతి అయ్యాయి విశ్వం వెంట తను వెళ్ళి వంట చేసి పెడదామంటే ఇక్కడ సంధ్య ఒకర్తే అయిపోతుంది పెళ్ళి కావలసిన పిల్ల సంధ్యని చూడ్డానికి ఎవరో ఒకరు వస్తూనే ఉన్నారు ఈ సమయంలో సంధ్యని విడిచిపెట్టి తను విశ్వం దగ్గరకి వెళ్ళలేదు పోనీ అందరం కలిసి ఆ ఊరే వెళ్ళిపోదామంటే సంతోష్ చదువు ఆటంకం అయిపోతుంది ఆ పల్లెటూరులో ప్రవీణ్ అసలే ఉండనంటాడు

అందుకే విశ్వాన్ని పెళ్ళికి ఒప్పించి విశ్వాన్ని ఒక ఇంటివాడిని చేసింది సుందరమ్మ!

విశ్వం భార్య అరుణ అందగత్తే కాకుండా అహంభావి కూడా! పెళ్ళైన మర్నాడే చెప్పింది తనా పల్లెటూరులో ఉండలేనని

విశ్వానికి కూడా అందరిని వదలి ఉండడం కష్టంగానే ఉంది రెండు సంసారాలైతే డబ్బు చాలదని అందరూ ఒక దగ్గర ఉంటే బాగుంటుందన్న ఉద్దేశ్యంతో ప్రయత్నం చేసి విజయనగరం వేయించుకున్నాడు

విశ్వం తిరిగి తమ దగ్గరకి రావడంతో సుందరమ్మ మనసు తేలికపడింది

మంచిరోజు చూసి కోడలు అరుణని తీసుకు వచ్చారు

అరుణ మొదట్లో మంచిగానే ఉండేది రాను రాను ఆమె ప్రవర్తనలో మార్పు వచ్చింది తన భర్త సంపాదన ఇంత మంది తింటున్నారన్న దుగ్ధ ఆమెలో ఎక్కువైపోయింది ఆమెలో ఈర్ష్యాసూయలు చెలరేగాయి ఫలితంగా భర్తచేత ఖరీదైన చీరలు, నగలు కొనిపించుకునేది లేనిపోని ఆడంబరాలెందుకు మన తాహతుకి తగ్గట్టు కొనుక్కోవడం మంచిదని విశ్వం చెబితే నేనంటే మీ కిష్టం లేదు నాకొక గుడ్డ ముక్క కొనడం కూడా మీకిష్టం లేదు అని ఏడ్చి అలిగి అన్నం తినడం మానేసేది

విశ్వం! దానితో గొడవెందుకురా! దానిష్ట ప్రకారమే కొనుక్కోని అనేది సుందరమ్మ!

ఇంట్లో గొడవలు పడడం ఇష్టంలేక అప్పు చేసైనా అరుణ కోరిక తీర్చేవాడు విశ్వం

అరుణ ఆ ఇంట్లో సుందరమ్మకి చేసే సాయం ఏమి ఉండేది కాదు బారెడు ప్రొద్దెక్కేక నిద్రలేవడం అదేమంటే నేను పడుకోవడం కూడా మీ కిష్టం లేదు అని అలిగి కూర్చునేది ఖాళీ సమయాల్లో నిద్రపోవడమో ఏ నవలో పట్టుకోవడమో తప్ప వంట పనిలోకి వెళ్ళేది కాదు

విశ్వం ఎన్నోసార్లు మందలించాడు ఆ అలవాట్లు మార్చుకోమని

ఈ ఇంటికి మీరు పెద్ద కొడుకు కాబట్టి సంపాదించిన దంతా వాళ్ళ చేతుల్లో పోస్తున్నారు అందరి క్రిందా అడ్డమైన చాకిరీ చెయ్యడానికి నేనేం దాసీదాన్ని కాదు అని ఈసడింపుగా మాట్లాడేది

విశ్వం కోపం పట్టలేక చెయ్యి చేసుకున్నాడని అలిగి కన్నవారింటికి వెళ్ళిపోయింది

నెల రోజులు గడిచినా అరుణ తిరిగి రాలేదు

ఒరేయ్ విశ్వం అది అలా కన్నవారింట్లో ఉండడం మర్యాద కాదురా! వెళ్ళి తీసుకురా! అని సుందరమ్మ నచ్చ జెప్పడంతో అరుణని మళ్ళీ తీసుకు వచ్చాడు

అరుణ మూతి విరుపులతో కోపతాపాలతో ఒక సంవత్సరం గడిచి పోయింది అరుణకి మగపిల్లవాడు పుట్టాడు అరుణ కోరిక మేరకు బారసాల ఘనంగానే జరిపించాడు విశ్వం

ఇంతలో చెల్లెలు, పెళ్ళి కుదరటంతో, అప్పు చేసి సంధ్య పెళ్ళి జరిపించాడు ఆడపిల్ల బాధ్యత తీర్చినందుకు సుందరమ్మ ఎంతో సంతోషించింది ఇంక మగ పిల్లలిద్దరికి, ఉద్యోగాలు వచ్చేస్తే, తనెవరి దగ్గరో ఒకరి దగ్గర కృష్ణా! రామా! అనుకుంటూ కాలం గడిపెయ్య వచ్చు, అనుకుంది సుందరమ్మ!

విశ్వం కొడుకు శరత్ మూడేళ్ళవాడయ్యాడు ఈ మధ్య కాలంలో ప్రవీణ్‌కి సంతోష్‌కి ఉద్యోగాలు రాలేదు

శరత్ అంటే ఆ ఇంట్లో అందరికి ముద్దే! శరత్ సుందరమ్మ దగ్గర బాగా మాలిమి అయ్యాడు సుందరమ్మని విడిచి శరత్ ఒక్కక్షణం ఉండేవాడు కాదు రాత్రి నిద్రపోయేటప్పుడు కూడా నాన్నమ్మ ప్రక్కలో పడుకుంటాననే ఏడ్చేవాడు శరత్‌కి అన్నం తినిపించడం నీళ్ళు పొయ్యడం అన్నీ సుందరమ్మే చేసేది

ఎప్పుడన్నా సుందరమ్మ పనిలో ఉన్నప్పుడు, అరుణచేత నీళ్ళు పోయించుకోరా అంటే ససేమిరా ఒప్పుకునేవాడు కాదు ఏడ్చి పేచీ పెట్టుకొని కూర్చునేవాడు ఇక చేసేదిలేక సుందరమ్మ నీళ్ళు పోసేది

అరుణకి అదిమాత్రం నచ్చేది కాదు సుందరమ్మ ఏదో మాయ మాటలాడి తన కొడుకుని తనకి కాకుండా చేస్తుందని బాధపడి పోయేది

ఆ రోజు సుందరమ్మకి విపరీతంగా జ్వరం వచ్చింది ఒళ్ళంతా నొప్పులుగా ఉండడంతో లేవలేక అలాగే పడుకుంది

ఇంతలో శరత్ ఏడుపు వినిపించడంతో గాబరాగా మంచం మీద నుండి లేచింది

వెధవా! నేను నీళ్ళు పోస్తే నీళ్ళు పోసుకోవా! నేను పెడితే అన్నం తినవా! నేను చస్తే అప్పుడు నిన్నెవరైనా చూస్తారురా! ఇప్పుడు నేను బ్రతికే ఉన్నానురా! నన్నెందు కిలా బాధపెడతావు? అని శరత్ వీపుమీద దబీ దబీమని గ్రుద్దుతోంది అరుణ!

ఆ దృశ్యం చూసిన సుందరమ్మ మనసు విలవిల్లాడింది

ఎందుకమ్మా వాడిని అలా కొడతావు? చిన్న పిల్లవాడు వాడికేం తెలుస్తుంది? ఎందుకు అనవసరంగా మాటలు జారతావు? అంది సుందరమ్మ మందలించినట్లు

నా బిడ్డని నేను కొట్టుకుంటాను, తిట్టుకుంటాను అడగడానికి మీరెవ్వరు? మీరంతా ఇలా ముద్దు చెయ్యబట్టే, వాడిలా పెంకిగా తయారవుతున్నాడు అంటూ శరత్ ఏడుస్తున్నా లెఖ్ఖ చెయ్యకుండా నీళ్ళు పొయ్యసాగింది

వెధవా! ఏడ్చావంటే చంపేస్తాను అని శరత్‌ని భయపెట్టి నీళ్ళు పోసింది

సుందరమ్మ ఏమీ అనలేక మౌనంగా ఊరుకుంది

అరుణా! నీ కేమైనా పిచ్చి పట్టిందా! వాడిని ఎందుకలా ఏడిపిస్తున్నావు? అంటూ వచ్చాడు విశ్వం

ఈ ఇంట్లో ఇంకొక్షణం ఉంటే పిచ్చే పడుతుంది అసలు మీకిప్పుడు ఏం తెలియదు వీ° ముద్దులతోటి, గారాబంతోనూ వీడొక ఫకీరు వెధవలాగ తయారైతే అప్పుడు తెలుస్తుంది రుసరుస లాడింది అరుణ!

అరుణా! నోరు మూసుకొని పడిఉండు నోరెత్తావంటే చంపేస్తాను అని కోపం పట్టలేక అరుణమీద చెయ్యి చేసుకున్నాడు విశ్వం

చంపండి అప్పుడు మీకు హాయిగా ఉంటుంది

ఈ ఇంట్లో కాలు పెట్టిన దగ్గరనుండి నాకేం సుఖం లేదు అంది ఏడుస్తూ!'

విశ్వం విసాగ్గా అక్కడనుండి వెళ్ళిపోయాడు

సుందరమ్మ బారంగా నిట్టూర్చింది

నానమ్మా నానమ్మా చూడు అమ్మ నన్ను కొట్టింది అని ఏడుస్తూ వచ్చిన మనవడిని ఒడిలోకి తీసుకుంది

★ ★ ★ ★

అరుణకి ఇంక ఆ ఇంట్లో ఉండటం ఇష్టంలేక వేరే కాపురం పెట్టించింది భార్య పోరు పడలేక ఆ ఊర్లోనే మరొక ఇల్లు అద్దెకి తీసుకున్నాడు విశ్వం

శరత్‌ని వదలి ఉండాలంటే సుందరమ్మకి ఎంతో బాధగా ఉండేది కాని కోడలు ఇంట్లో ఉండి ప్రతిరోజూ ఏదో ఒక దెబ్బలాట పెట్టుకోవటం ఇష్టం లేక అరుణ ఇష్టప్రకారమే చెయ్యమంది

విశ్వం అరుణ శరత్ ఇంట్లోంచి వెళ్ళిపోవటంతో ఇల్లంతా చిన్నబోయింది ప్రవీణ్ సంతోష్ అప్పుడప్పుడు విశ్వం ఇంటికి వెళ్ళి శరత్‌ని చూసి వస్తుండేవారు

ప్రవీణ్‌ని చూడటంతో శరత్ ఎంతో ఏంగా బాబయ్య కాళ్ళు చుట్టేసేవాడు బాబయ్యా! నన్ను నానమ్మ దగ్గరకి తీసుకెళ్ళవా' అని అడిగేవాడు

నువ్వు నాన్న అమ్మ కలిసి వద్దురుగాని అని నచ్చచెప్పి అక్కడ నుండి బయటపడేవాడు

ఆ తర్వాత శరత్ ఏడుస్తూనే కూర్చునేవాడు

ఎప్పుడైనా సుందరమ్మ మనసు కట్టుకోలేక శరత్‌ని చూద్దామని వస్తే ఇంక మమ్మల్ని ఇక్కడ కూడా బ్రతకనివ్వరా! నా బిడ్డను నాకు కాకుండా చెయ్యడానికే ఇలా వస్తున్నారు అని సూటిపోటి మాటలనటంతో సుందరమ్మ ఆ ఇంటికి వెళ్ళటం మానుకుంది




ప్రవీణ్ సంతోష్ కూడా విశ్వం ఇంటికి వెళ్ళడం మానుకున్నారు

అప్పుడప్పుడు విశ్వమే శరత్‌ని తీసుకొని తల్లి దగ్గరకి వెళ్ళేవాడు

★ ★ ★ ★

గడియారం టంగు టంగున పన్నెండు గంటలు కొట్టడంతో కుర్చీలోనే కునికిపాట్లు పడుతున్న అరుణ ఉలిక్కిపడి లేచింది

ఆత్రంగా బాబు ఒళ్ళు తడిమి చూసింది బాబు ఒళ్ళు పెనంలా కాలిపోతుంది బాబు నుదుటి మీద తడి గుడ్డ ఆరిపోవటంతో దాన్ని మళ్ళీ నీళ్ళల్లో తడిపి నుదుటి మీద వేసింది

అమ్మా నాకు నాన్నమ్మని చూపించవూ' నేను నాన్నమ్మ దగ్గరికి వెళ్ళిపోతాను అని కలవరిస్తున్నాడు శరత్'

ఆ మాటలు వింటుంటే అరుణ మనసులో దుఃఖం ఉవ్వెత్తున లేస్తోంది భగవంతుడా! నా బిడ్డను నాకు దూరం చెయ్యకు అని మనసులోనే




వేడుకుంది

సాయంత్రం డాక్టరుగారు బాబుని చూడడానికి వచ్చినప్పుడు అతను చెప్పిన మాట వినేసరికి తనకి మతిపోయింది

బాబుకి వాళ్ళ నాన్నమ్మని చూపిస్తేనే గాని బ్రతకడని అది బెంగ జ్వరమని వెంటనే ఆవిడని పిలిపించమని చెప్పినప్పుడు తను భయపడి పోయింది

డాక్టరుగారు చెప్పిన వెంటనే విశ్వం తల్లి దగ్గరకు వెళ్ళాడు

సుందరమ్మ పది రోజుల క్రిందటే టూరిస్టు బస్సులో యాత్రలు చెయ్యడానిక వెళ్ళిందని అమ్మ మనసు ఏమి బాగులేకే ఈ ప్రయాణం పెట్టుకుందని

# వారధి

ప్రవీణ్ చెప్పేసరికి విశ్వం దిలాపడి పోయాడు

ఆ సంగతి విన్న దగ్గరనుండి అరుణ మనసు మనసులో లేదు అసలు ఆవిడ మనసు బాగులేక పోవడానికి బాబు ఇలా బెంగపెట్టుకోవడానికి అన్నిటికి తనే కారణం తన అజ్ఞానం వల్ల ఒక నిండు కుటుంబం విడిపోయింది తన కన్న బిడ్డ ప్రాణాలు రేపో మాపో అన్నట్టున్నాయి తను ఆ ఇంటి నుండి వేరు పడిపోయి సాధించిం దేమిటి? వేరుపడ్డ రెండు నెలలకే బాబు బెంగపడి జ్వరం తెచ్చుకొన్నాడు

అరుణ పశ్చాత్తాపంతో కుమిలిపోయింది

* * * *

అలా మరొక వారం రోజులు గడిచి పోయాయి

శరత్ జ్వరం ఏమాత్రం తగ్గలేదు దుబ్బుగా దబ్బపండులాగ ఉండేబాబు శరీరం ఎండిపోయి ఎముకల గూడులా తయారయ్యింది

అరుణ కూడా బెంగతో అన్నం తినడం మానేసింది

ప్రవీణ్ సంతోష్ శరత్ దగ్గరే ఉంటున్నారు

లేడిపిల్లలా గెంతుతూ వచ్చీరాని మాటలతో అందరిని నవ్విస్తూ చలాకిగా తిరిగే శరత్ కాళ్ళు విరిగిపోయినట్లు అలా మంచానికే అతుక్కు పోయాడు శరత్‌ని చూస్తుంటే విశ్వానికి బెంగగానే వుంది

అప్పుడు వచ్చింది సుందరమ్మ!

అత్తగారిని చూడగానే బావురుమంది అరుణ!

ఊరుకో అరుణా! బాబుకేం కాదు అని ఆమెని ఓదార్చి శరత్ మంచం దగ్గరకి వెళ్ళింది

చిక్కి శల్యమైన శరత్‌ని చూడగానే సుందరమ్మ కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి

బాబూ! శరత్! నేను! నాన్నమ్మని వచ్చానురా! కళ్ళు తెరవరా! అంది ఆవెదనగా సుందరమ్మ!

నాన్నమ్మ గొంతు విని శరత్ నెమ్మదిగా కళ్ళు తెరిచాడు నా న్న మ్మ అన్నాడు నెమ్మదిగా!

అంతవరకు జ్వరంతో ఒళ్ళు తెలియకుండా పడివున్న శరత్ నోట్లోంచి వెలువడ్డ ఆ మూడు పలుకులకే ఇంటిల్లిపాది సంబరపడి పోయారు

శరత్‌కి జ్వరం వదిలేవరకు తిండి నిద్రమాని శరత్ మంచం దగ్గరే కనిపెట్టుకొని కూర్చుని వేళకి మందులు వేసేది సుందరమ్మ సేవల వల్ల శరత్ మళ్ళీ మనుషుల్లో పడ్డాడు

నాన్నమ్మ! నన్ను వదలి ఎక్కలికి వెళ్లొద్దు అన్నాడు శరత్ గారంగా!

నేను రోజూ వచ్చి నిన్ను చూస్తానురా! నేను ఇంటికి వెళ్ళకపోతే అక్కడ మి బాబయ్యలకి ఎవరు వండి పెడతారు? నాకోసం బెంగ పెట్టుకోకుండా బుద్ధిగా ఉండు అంది సుందరమ్మ!

అత్తయ్యా! మీరింకెక్కడికి వెళ్ళొద్దు నా బాబుని దక్కించి నాకు పుత్రబిక్ష పెట్టేరు మిమ్మల్ని అపార్థం చేసుకొని ఇన్నాళ్ళూ అనవసరంగా లేనిపోని కలతలు సృష్టించాను ఇక మన మందరము ఒక దగ్గరే ఉందాము అంది అరుణ ఆమె మాటలకి జవాబిస్తూ!

అరుణా! నాకంతకన్న కావలసిం దేమిటి? శరత్‌ని వదలి ఉండాలంటే నాకెంత బాదగా ఉందో చెప్పలేను అంది ఆనందంగా!

నాన్నమ్మ ఎంత మంచిదో! నాన్నమ్మ నన్ను వదలి వెళ్ళిపోదు అని ఆమె భుజాల చుట్టూ చేతులు వేసాడు శరత్!

కలతలు రేగిన ఈ కుటుంబం పూర్తిగా విడిపోకుండా వారధి కట్టావురా శరత్! అంది సుందరమ్మ శరత్‌ని ముద్దు పెట్టుకుంటూ! □